

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
గురువారం | 30 నవంబర్ 2023 | www.navatelangana.com

నేడు ఓటర్ తీర్పు



- ఉమ్మడి జిల్లాలో 21,83,235 మంది ఓటర్లు
- భద్రాద్రి జిల్లాలో 7 నుంచి సా.4 గం.వరకే పోలింగ్
- ఖమ్మంలో 1456, కొత్తగూడెంలో 1098 పోలింగ్ కేంద్రాలు
- వెబ్‌కాస్టింగ్‌లు, సీసీ కెమెరాలతో నిఘా పటిష్టం
- నేడు కూడా కొనసాగనున్న ప్రలోభాలు..



తెలంగాణ సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా గురువారం రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ జరగనుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 21,83,235 మంది ఓటర్లు తమ తీర్పును నేడు వెలువరించనున్నారు. ఈవీఎంలలో నిక్షిప్తమైన ఓటర్ల తీర్పును డిసెంబర్ 3వ తేదీన వెలువరిస్తారు. ఖమ్మం జిల్లాలో 1496 పోలింగ్ స్టేషన్‌లలో 12,16,796 మంది, భద్రాద్రి కొత్తగూడెంలో 1098 పోలింగ్ స్టేషన్‌లలో 9,46,439 మంది ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగనుండగా మావోయిస్టు ప్రభావిత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతో పాటు మరికొన్ని నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్ జరుగుతుంది. డిసెంబర్ 3వ తేదీ ఆదివారం ఫలితాలు వెల్లడిస్తారు.

▸ వివరాలు 4లో...

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

నవతెలంగాణ
02
ఖమ్మం
గురువారం | నవంబర్ 30 2023 | www.navatelangana.com

పోలింగ్ సిబ్బంది విధుల పట్ల అలసత్వం వహించవద్దు

- ఖమ్మం జిల్లా కలెక్టర్ గౌతం

నవతెలంగాణ-వైరా టౌన్

30వ తేదీన జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో పోలింగ్ సిబ్బంది విధుల పట్ల అలసత్వం వహించకుండ ఓటింగ్ సమగ్రంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ గౌతం కోరారు. బుధవారం వైరా నియోజకవర్గ కేంద్రంలోని టీఎస్ఎస్ డబ్ల్యూఆర్ఎస్ గురుకుల పాఠశాలలో ఏర్పాటుచేసిన ఈవీఎం, ఎలక్షన్ మెటీరియల్ పంపిణీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ గౌతం, పోలీస్ కమిషనర్ విష్ణు వారియర్, రిటర్నింగ్ అధికారి సత్య ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గౌతం ఎన్నికల విధులపై పోలింగ్ సిబ్బందికి అధికారులకు, అవగాహన కల్పించారు. ఎన్నికల విధులను సమగ్రంగా నిర్వహించాలని కోరారు. ఎన్నికల విధుల పట్ల అలసత్వం వహిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రాలలోనే బస చేయాలని కోరారు. బంధువుల ఇండ్లకు, ఇతర ప్రాంతాలకు వెళ్లవద్దని హెచ్చరించారు. అధికారులు నిష్పక్షపాతంగా ఓటింగ్ నిర్వహించాలని కోరారు. కొంతమంది పోలింగ్ సిబ్బంది ఎన్నికల శిక్షణ పొంది విధులకు హాజరుకాని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొని, సస్పెన్షన్ విధిస్తామని తెలిపారు. పోలింగ్ సిబ్బంది రాజకీయ పార్టీల నాయకులతో అనుకూలంగా వ్యవహరించిందని సమగ్రంగా ఓటింగ్ జరిగే విధంగా పనిచేయాలని కోరారు. అనంతరం నియోజకవర్గంలోని ఐదు మండలాలకు ఎన్నికల విధులకు వెళ్లే పోలింగ్ మెటీరియల్ ఈవీఎం వాహనాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రతి వాహనానికి భారీ ఎస్కార్టుతో పోలింగ్ కేంద్రాలకు తరలించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ రెహమాన్, ఎన్నికల స్పెషల్ ఆఫీసర్లు, పోలీస్ సిబ్బంది, సిఆర్పిఎఫ్ బలగాలు తదితరులు పాల్గొన్నారు.





ఆకర్షణీయంగా మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు

ఓటర్ల ఆకర్షించే విధంగా ఏర్పాటు

నవతెలంగాణ-కల్లూరు

ప్రశాంతమైన వాతావరణంలో ఆకర్షణీయంగా ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రంలో ఓటు వేయటానికి వచ్చే ఓటర్లను ఆకర్షించే విధంగా మోడల్ పోలింగ్ కేంద్రంను బుధవారం ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో జిల్లా అధికారుల ఆదేశం మేరకు గ్రామ కార్యదర్శి ఎస్.మురళి ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడంతో ఓటర్లను ఆకర్షించే విధంగా పాఠశాల గేటు దగ్గర నుండి తెల్లటి పరదాలతో పోలింగ్ కేంద్రం వరకు ఆకర్షణయంగా కట్టారు. పోలింగ్ కేంద్రం ప్రారంభంలో స్వాగత ఆర్చి ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రం ద్వారా బేలున్లతో ఆకర్షణంగా ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఓటర్లను క్యూలో నిలవడం కోసం, వృద్ధులు కూర్చోవడానికి, ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాలను చూడగానే ఇక్కడేదో శుభకార్యం జరుగుతున్నట్లుగా అనిపించే విధంగా ఆకర్షణీయంగా మోడల్ కేంద్రాన్ని తీర్చిదిద్దారు. ఓటర్లు చూడగానే ఆకట్టుకునే విధంగా ఉంది.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన కేసీఆర్

- ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి
- ఉద్యమకారుల స్టీరింగ్ కమిటీ రాష్ట్ర చైర్మెన్ కేవీ. కృష్ణారావు

నవతెలంగాణ-వైరాటౌన్

తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన రావాలంటే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందాలని తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ కేవీ. కృష్ణారావు పేర్కొన్నారు. బుధవారం ఖమ్మం జిల్లా వైరాలో ఉద్యమకారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణలో పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ పార్టీ అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. కల్వకుంట్ల కుటుంబం మొత్తం స్కాములు, దోపిడీల పేరుతో రాష్ట్ర సంపదను దోచుకున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్, కేటీఆర్, కవిత కనుసనల్లోనే టీఎస్పీఎస్ లో లీకులు జరిగాయని, లంచాల ఇచ్చిన వారికే ఉద్యోగాలు కల్పించారని ఆరోపించారు. ఆనాడు తెలంగాణ ఉద్యమం కోసం పోరాటం చేసిన ఒక్కరికి కూడా సరైన గుర్తింపు లేదన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలందరూ తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ఉద్యమకారులకు పెద్దపీట వేసిందన్నారు. ఉద్యమకారులకు 250 చదరపు గజాలు, అమరవీరుల కుటుంబాలకు 25వేలు ప్రకటించిందని తెలిపారు. ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, 200 యూనిట్ల విద్యుత్తు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, గృహలక్ష్మి కింద 5 లక్షల రూపాయలు ఇల్లు, రైతులకు 15వేల రైతు భరోసా, మహిళలకు ?4000 పెన్షన్ హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని, వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల సంఘం జిల్లా చైర్మన్ బచ్చల పద్మాచారి, భూక్య రాంబాబు నాయక్, రాయల రాము, బట్టు రాజేందర్, షేక్ మస్తాన్, షేక్ మహ్మద్ మీరా, షేక్ నాగులమీరా, షేక్ అక్బర్, షేక్ నాగులమీర, దొడ్డ శ్రీనివాసరెడ్డి, నున్న రామారావు, పొట్టేటి బ్రహ్మ రెడ్డి, అడపా అనిల్, , పరుచూరి సురేష్ కృష్ణ, తుమ్మలపల్లి రామారావు, రావుల గోపి గౌడ్, సీతా కుమారి తదితరులు పాల్గొన్నారు.





నేడే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్

ఏర్పాట్లు పూర్తి : తహసీల్దార్ ఎర్రపాటి రామారావు

144 సెక్షన్ అమలు : ఎస్సై నరేష్

నవతెలంగాణ-ముదిగొండ

తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్థానాలకు గురువారం ఎన్నికల పోలింగ్ జరగనున్నది. మధిర నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహించేందుకు మండలంలోని అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని తాసిల్దార్ ఎర్రపాటి రామారావు బుధవారం తెలిపారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. మండలంలో ఎన్నికల పోలింగ్ పూర్తయ్యే వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటదని, రాజకీయ పార్టీల వారు, ఓటర్లు గమనించాలని ఎస్ఐ గజ్జెల నరేష్ పేర్కొన్నారు. ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు మండల ప్రజలు, ఓటర్లు రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని ఎస్సై కోరారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మధిర నియోజకవర్గంలో ప్రధానంగా మూడు పార్టీల అభ్యర్థులు సిపిఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పాలడుగు భాస్కర్, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు లింగాల కమల్ రాజు, మల్లు భట్టి విక్రమార్క ఎన్నికల బరిలో నిలిచిన విషయం విధితమే.

కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎంపీపీ

నవతెలంగాణ-ఎర్రుపాలెం

బీఆర్ఎస్ పార్టీకి షాక్ ఇచ్చి ఎర్రుపాలెం మండల ఎంపీపీ దేవరకొండ శిరీష దంపతులు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మధిర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మల్లు భట్టి విక్రమార్క వారిని కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

- పోలింగ్ కేంద్రాలకు చేరిన సిబ్బంది
- ఎలాంటి సంఘటన జరగకుండా బందోబస్తు

నవతెలంగాణ-కల్లూరు

అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి జరిగే పోలింగ్ మండలంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సత్తుపల్లి నియోజకవర్గంలో కల్లూరు మండలం లో మొత్తం ఓటర్స్ 53,430 మంది ఓటర్స్ ఉండగా మొత్తం 31 గ్రామపంచాయతీలో 63 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పోలింగ్ నిర్వహణ కోసం 252 మంది సిబ్బందిని నియమించారు. వివిఎంలతో బుధవారం సాయంత్రం సిబ్బంది పోలింగ్ కేంద్రాలు చేరుకున్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద మంచినీరు, మరుగుదొడ్లు, విద్యుత్తు, ఫ్యాన్లు, తదితరు సౌకర్యాలను సమకూర్చారు, ఓటు వేయడానికి వచ్చిన ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. మండలాన్ని ఐదురూట్లు ఏర్పాటు చేసి ప్రతి రూటుకి ఒక సెక్టార్ ఆఫీసర్ని నియమించారు. ఆ సెక్టార్ల పరిధిలో ఉన్న పోలింగ్ బూతులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వాటి పరిష్కరించడం కోసం కృషి చేయడం గంట గంటకు పోలింగ్ సర్వేలను నమోదు చేయటం, ప్రశాంతంగా పోలింగ్ జరిగే విధంగా సిబ్బందని సమయత్వం చేయటం వంటి కార్యక్రమాలను పరిశీలిస్తారు.



మండలంలో ఏడు సమస్య సంస్థాత్మక గ్రామాలు భారీ బంద్ బస్తు

మండలంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సమస్య సంస్మాత్మక గ్రామాలుగా గుర్తించినట్లు ఎస్సై పి.రఘు తెలిపారు. మండలంలోని కప్పల బంధం, పేరువంచ, లింగాల, చెన్నూరు, పెద్ద కోరుకొండి, వెన్నవల్లి, చిన్న కోరుకొండి సమస్య సంసాత్మక గ్రామాలుగా గుర్తించారు. ఇక్కడ పారా మిలటరీ ఫోర్సును నియమించారు. మొత్తం మండలం మొత్తం మీద అన్ని పోలింగ్ కేంద్రాలకు 150 మంది పోలీసులు నియమించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్ర నిబంధనలు ఖచ్చితంగా పాటించడానికి రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. మండలం మొత్తం పరిరక్షించడానికి ఎస్సైలను నిర్మించినట్లు తెలిపారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేటట్టుగా రాజకీయ పార్టీలు ప్రజలు సహకరించాలని ఎస్సై రఘు కోరారు.



పోలింగ్‌కు సర్వం సిద్ధం

నవతెలంగాణ-కామేపల్లి

మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీలలో 36 పోలింగ్ బూత్ లలో ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. బుధవారం నాటికి పోలింగ్ సిబ్బంది పోలింగ్ బూత్‌లకు చేరుకున్నారు. మండల వ్యాప్తంగా 34,364ఓటర్లు ఓటు హక్కు వినియోగిం చుకోనున్నారు. మండల వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కామేపల్లి ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఎన్నికల సందర్భంగా మండలంలో 144 సెక్షన్ అమలులో ఉంది.

ఎర్రుపాలెంలో 54 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

నవతెలంగాణ-ఎరుపాలెం

నేడు జరగనున్న శాసనసభ ఎన్నికలలో ఎర్రుపాలెం మండలంలోని 31 గ్రామపంచాయతీలకుగాను 54 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తాసిల్దార్ మన్నే ఉషా శారద తెలిపారు. మండలంలో పురుషుల ఓట్లు 19,161, మహిళలు 19,906, ఓట్లు మొత్తం 39,067 ఓట్లు ఉన్నట్లు తెలిపారు.

దండకారణ్యంలో జిల్లా పోలీస్ బాస్



- నిర్భయంగా ఓటు వేయండి
- జిల్లా ఎస్పీ వినీత్ జీ

నవతెలంగాణ-చెర్ల

ఈరోజు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి కోరారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా పోలీసు శాఖ అన్ని రకాల కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన పునర్ఘాటించారు.

ప్రజా స్వామ్య బద్ధంగా జరిగే ఎన్నికల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మండల వ్యాప్తంగా ఉన్న 35 పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మకంగా ఉన్నాయని వాటన్నింటికీ పోలీస్ శాఖ కట్టుదిట్టమైన రక్షణ కవచాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. అనంతరం మండల పరిధిలోని పూసుగుప్పలో మంగళవారం మావోయిస్టులు తగలబెట్టిన లారీ ఘటన స్థలానికి ద్విచక్ర వాహనంపై చేరుకొని రోడ్డు పైన సగం వరకు ఖాళీ బూడిదై ఉన్న లారీని తీపించేసి పూసుగుప్ప కు చెర్లకు రవాణా మార్గాన్ని పునర్ధరించడం తో పలువురు మనల్ని పొంది శభాష్ పోలీసింగ్ అని పించుకున్నారు.

పోలింగ్ కేంద్రం సందర్శన

చర్ల మండలంలోని ఉంజుపల్లి గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన



సమస్యాత్మక పోలింగ్ కేంద్రాన్ని ఎస్పీ సందర్శించారు. ఆయా కార్యక్రమంలో ఎస్పీతోపాటు ఓఎస్డి సాయి మనోహర్, డి.ఎస్.పి సత్యనారాయణ, భద్రాచలం ఏ ఎస్పి పరితోష్ పంకజ్, చర్ల సిఐ బి .రాజగోపాల్, ప్రత్యేక పోలీస్ అధికారులు బి .అశోక్, రాజు వర్మ సిబ్బంది, సిఆర్పిఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: సీఐ

నవతెలంగాణ-ఇల్లందు



అసెంబ్లీ ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని ఇల్లందు సీఐ కరుణాకర్ హెచ్చరించారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇల్లందులో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్ జరుగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్లు దాటి ఉండాలని, వాహనాలను 200 మీటర్ల దూరంలో పార్కింగ్ చేయాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో 144 సెక్షన్ అమల్లో ఉన్నందున గుంపులు గుంపులుగా ఎక్కడ ఉండరాదని తెలిపారు. ఎటువంటి అల్లర్లు, ఘర్షణలకు పాల్పడినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలు ఈ విషయాలను గమనంలోకి తీసుకోవాలని కోరారు.

ఓటరు మదిలో ఏముందో ఏమో...

- ఇల్లందులో 20 మంది అభ్యర్థుల పోటీ
- 15 మంది ఆదివాసీ, ఐదుగురు బంజారాలు
- ఇండిపెండెట్స్‌గా 16 మంది
- ఓట్ల చీలికలు అనివార్యం
- ఎన్నికలు ఉత్కంఠభరితమే



నవతెలంగాణ-ఇల్లందు

ఎన్నికల ప్రచారాలు ముగిసిన అనంతరం అంతా సైలెంట్‌గా ఉంది. కొన్ని రాజకీయ పార్టీలు తాయిలాలు, డబ్బు పంపిణీ చేసినప్పటికి ప్రచారాలకు నీళ్ళలా కోట్లాది రూపాయలు ఖర్చు చేసినప్పటికి ఎవరికి ఓటేయాలో ఓటరు డిసైడ్ చేసుకున్నారు. ఇల్లందు ఎస్‌టి నియోజకవర్గం. నియోజకవర్గంలో ప్రధానంగా బీఆర్ఎస్ అభ్యర్థిగా బానోత్ హరిప్రియ నాయక్, కాంగ్రెస్ అభ్యర్థిగా కోరం కనయ్య, సీపీఐ(ఎం) అభ్యర్థిగా దుగ్గి కృష్ణ, బీజేపి అభ్యర్థిగా రవీంద్ర నాయక్, బీఎస్‌పి అభ్యర్థిగా బాదావత్ ప్రతాప్‌లు పోటీలో ఉన్నారు. వీరిలో హరిప్రియ మాజీ ఎంఎల్‌ఏ కాగా కోరం కనయ్య జడ్‌పి ఛైర్మన్‌గా ఉన్నారు. 2014, 2018 ఎన్నికల్లో సైతం వీరిద్దరూ పోటీ చేశారు. గెలిచిన అనంతరం ఇద్దరూ పార్టీలు మారినవారే. మాజీ ఎంఎల్‌ఏ గుమ్మడి నర్సయ్య కూతురు డా. అనురాధ ఇండిపెండెంట్ గా పోటీలో ఉంది. న్యూడెమొక్రసీ మద్దతు ఇస్తోంది. ప్రజాపంథా పార్టీల తరపున ఇల్లందు మండలానికి చెందిన మాణిక్యారం సర్పంచ్ మోకాళ్ళ కృష్ణ పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా చీమల వెంకటేశ్వర్లు, ఆజాద్ పార్టీ తరపున రిటైర్డ్ సీఐ జార బిక్షం పోటీ చేస్తున్నారు. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీతోపాటుగా ఇక కొత్త పార్టీలు ఇండిపెండెంట్స్‌గా రంగలో ఉన్నాయి. ఎస్‌టీ నియోజకవర్గమైన ఇల్లందులో ఆదివాసీలు 15 మంది. బంజారాలు 5గురు పోటీలో ఉన్నారు. వీరిలో ఎవరెన్ని ఓట్లు చీలుస్తారోనని ప్రధాన పార్టీల అభ్యర్థులు భయం భయంగా ఉన్నారు. దీంతో ఓట్లు తారుమారై ఎవరు గెలుస్తారోనని ఉత్కంఠతగా ఉన్నారు.

స్పెషల్ క్యాస్వెల్ లీవ్ ఇవ్వాలి

సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నరసింహారావు

నవతెలంగాణ-కొత్తగూడెం



అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రెండు రోజుల పాటు స్పెషల్ క్యాస్వెల్ లీవ్ ఇవ్వాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. ఈ మేరకు అధికారులకు గురువారం వినతి పత్రం అందజేశారు. 29, 30వ తేదీల్లో సింగరేణి ఉద్యోగస్తులను ఎలక్షన్ డ్యూటీలో వినియోగించుకుంటున్న వారికి ఆ మరునాడు డిసెంబర్ 1వ తేదీన స్పెషల్ క్యాస్వెల్ లీవ్ ఇవ్వాలని జీఎం. పర్సనల్ హనుమంతరావుకి వినతి పత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే వారికి నవంబర్ 29, 30 తేదీల్లో ఎలక్షన్ డ్యూటీలో పనిచేసిన వారికి డిసెంబర్ 1వ తేదీన స్పెషల్ క్యాస్ వెల్ లీవ్ ఇస్తున్నారని తెలిపారు. సింగరేణి అధికారులు మాత్రం ఈ విషయంలో పట్టించుకోవడం లేదని అన్నారు. సింగరేణి యాజమాన్యం తక్షణమే మరోసారి పునరాలోచించి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా డిసెంబర్ 1వ తేదీన స్పెషల్ లీవ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందుకు సంబంధించి జిల్లా ఎన్నికల అధి కారి, జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని సింగరేణి అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని నర్సింహారావు కోరారు.

పినపాక నియోజకవర్గంలో మొత్తం పోలింగ్ స్టేషన్స్ 244

నవతెలంగాణ-మణుగూరు

పినపాక నియోజకవర్గంలో జనరల్ పోలింగ్ స్టేషన్స్ 241 కాగా కొత్తగా మూడు యాడ్ చేశారు. మొత్తం 244 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. పినపాక నియోజకవర్గం మొత్తం పోలింగ్ సిబ్బంది 1156 మంది, ఎల్‌డబ్ల్యూఈ 120 పోలింగ్ కేంద్రాలకు 8 మంది చొప్పున బలగాలు కేటాయింపు జరిగింది. మిగతా పోలింగ్ కేంద్రలకు ఒక్కొక్కరు చొప్పున కేటాయించారు.

ఆళ్లపల్లిలో 11 పోలింగ్ కేంద్రాలు కాగా పురుషులు ఓటర్స్ 4372, మహిళా ఓటర్స్ 4309 మొత్తం 8682 ఉన్నారు.

అశ్వాపురం మండలం 41 పొలింగ్ కేంద్రాలు
పురుషులు ఓటర్లు 15661 మంది
మహిళ ఓటర్లు 16449
మొత్తం 32110

బూర్గంపాడు మండలం 57 పోలింగ్ కేంద్రాలు
మొత్తం ఓటర్లు 48645 మంది కాగా ఇందులో పురుషులు 23957, మహిళ 24686.

గుండాల మండలం 17 పొలింగ్ కేంద్రాలు
మొత్తం ఓటర్లు 12656
పురుషులు 6382
మహిళలు6274

కరకగూడెం పోలింగ్ కేంద్రాలు 14
మొత్తం ఓటర్లు 12552
పురుషులు 6291
మహిళలు 6261

మణుగూరు మండలం 66 పోలింగ్ కేంద్రాలు
మొత్తం ఓటర్లు 57498
పురుషులు 28356
మహిళలు 29140

పినపాక మండలం 38 పోలింగ్ కేంద్రాలు
మొత్తం ఓటర్లు 26260
పురుషులు 12802
మహిళలు 13458

పినపాక నియోజకవర్గం మొత్తం ఏడు మండలాలకు గాను నియోజకవర్గ ఓటర్లు 198402 మంది ఉన్నారు. ఏడు మండలాలకు గాను మూడు ఫ్లైయింగ్ స్క్వార్డ్ టీంలు ఉంటాయి. ఒక్కొక్క టీం లో నలుగురు సభ్యులు ఉంటారు.

ఆళ్ళపల్లి మండలంలో ఓటర్లు 8681

- అత్యధిక రాఘవాపురంలో..1246
- అత్యల్పంగా దొంగతోగులో 76 మంది
- స్వల్ప తేడాతో గెలిచే అవకాశం ఉన్న నేపథ్యంలో
- ఆళ్ళపల్లి మండలంలోని ప్రతి ఓటూ విలువైనదే

నవతెలంగాణ - ఆళ్ళపల్లి

మండలంలో మహిళా ఓటర్లు 4309 ఉండగా, పురుషులు 4372 మంది ఓటర్లు ఉన్నారు. మొత్తం స్త్రీ, పురుషుల ఓటర్ల సంఖ్య 8681గా ఉంది. ఇక పినపాక నియోజకవర్గంలో 7 మండలాలు ఉండగా అతి తక్కువ ఓటర్లు ఆళ్ళపల్లి మండలంలో ఉండటం గమనార్హం. అలాగే ఆళ్ళపల్లి మండలంలో 9 పోలింగ్ కేంద్రాలు ఉండగా అందులో పోలింగ్ స్టేషన్‌లు 11, 16 నుంచి 25 వరుసగా ఉన్నాయి. ఇదిలా ఉంటే ఆళ్ళపల్లి మండలంలో ఎక్కువ మంది ఓటర్లు (1246) ఉన్న రాఘవాపురం గ్రామంలోని పోలింగ్ స్టేషన్ నిలవగా, రాష్ట్రంలోనే చిన్న గ్రామ పంచాయతీ అయిన ఆళ్ళపల్లి మండల పరిధిలోని దొంగతోగు గ్రామ పంచాయతీలో 76 మంది ఓటర్లు మాత్రమే ఉన్నారు. మిగతా 11 గ్రామ పంచాయతీల ఓట్ల సంఖ్య కంటే చాలా తక్కువ. గుండాల మండల పరిధిలోని ముత్తాపురం గ్రామానికి దొంగతోగు గ్రామం దగ్గరగా ఉండటంతో ఎన్నికల ప్రత్యేక అధికారులు ఓటర్ల సౌలభ్యం కోసం ముత్తపురం పోలింగ్ కేంద్రంలో 9, 10 పోలింగ్ బూతులను ఏర్పాటు చేశారు.

కాగా, పినపాక నియోజకవర్గంలో నేడు జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆయా పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు మొత్తం 18 మంది బరిలో ఉన్న నేపథ్యంలో ఆళ్ళపల్లి మండలంలో ఎవరికి అత్యధిక మెజారిటీ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఎవరు నిలుస్తారనేది, వచ్చే డిసెంబర్ 3వ తేదీ వరకు వేచి చూడాల్సిందే. ప్రధానంగా బారాస, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల్లో ఆళ్ళపల్లి మండలంలోని ఓటర్లు ఎవరికి మెజారిటీ కల్పిస్తారనేది కీలకమైనది. ఎందుకంటే బారాస, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థుల మధ్య అతి తక్కువ మెజారిటీతో గెలిచే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆళ్ళపల్లి మండలంలో ఎవరికి ఎక్కువ ఓట్లు వస్తాయి అలాగే ప్రతి ఓటూ విలువైనదిగా మారింది. మండలంలో ఎంత శాతం ఓటర్లు తమ ఓటు వేస్తారు, ఎంత శాతం పోలింగ్ నమోదవుతుంది అవుతుంది అనేది చాలా కీలకంగా మారనుంది.

విధులకు గైర్హాజరయినందుకు సస్పెండ్

నవతెలంగాణ పాల్వంచ

పినపాక నియోజకవర్గంలో పోలింగ్ విధులు కేటాయించిన సిబ్బంది విధులకు గైర్హాజరయినందున ఎన్నికల సంఘం నియమావళి మేరకు విధుల నుండి సస్పెండ్ చేసినట్లు రిటర్నింగ్ అధికారి ప్రతీక్ జైన్ తెలిపారు. ఎన్నికల సమయంలో కార్యస్థానం విడిచి వెళ్ళొద్దని ఆదేశించారు. తొలగించిన వారిలో శ్యామల సత్తిబాబు, ఓపిఓ, వి.కవిత, ఎస్జిటి, ఎంపీపీఎస్ గంగోలు, దుమ్ముగూడెం మండలం, ఏంజె రాణి, స్కూల్ అసిస్టెంట్, ఎంపియుపిఎస్ సోముల గూడెం, పాల్వంచ మండలం, శర్మను విధుల నుండి తొలగించినట్లు ఆయన చెప్పారు.

నేడు ఓటర్ తీర్పు

- ఉమ్మడి జిల్లాలో 21,83,235 మంది ఓటర్లు
- భద్రాద్రి జిల్లాలో 7 నుంచి సా.4 గం.వరకే పోలింగ్
- ఖమ్మంలో 1456, కొత్తగూడెంలో 1098 పోలింగ్ కేంద్రాలు
- వెబ్‌కాస్టింగ్‌లు, సీసీ కెమెరాలతో నిఘా పటిష్టం
- నేడు కూడా కొనసాగనున్న ప్రలోభాలు..



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా గురువారం రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ జరగనుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 21,83,235 మంది ఓటర్లు తమ తీర్పును నేడు వెలువరించనున్నారు. ఈవీఎంలలో నిక్షిప్తమైన ఓటర్ల తీర్పును డిసెంబర్ 3వ తేదీన వెలువరిస్తారు. ఖమ్మం జిల్లాలో 1496 పోలింగ్ స్టేషన్‌లలో 12,16,796 మంది, భద్రాద్రి కొత్తగూడెంలో 1098 పోలింగ్ స్టేషన్‌లలో 9,46,439 మంది ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగనుండగా మావోయిస్టు ప్రభావిత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతో పాటు మరికొన్ని నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్ జరుగుతుంది. డిసెంబర్ 3వ తేదీ ఆదివారం ఫలితాలు వెల్లడిస్తారు.

ఖమ్మంలో 822 లొకేషన్స్‌లో పోలింగ్...

ఖమ్మం జిల్లాలో 822 లోకేషన్స్‌లో 1456 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నిర్వహిస్తారు. ఒక్కో లోకేషన్‌లో రెండు, అంతకుమించి పోలింగ్ బూత్‌లు కూడా ఉంటాయి. పోలింగ్‌బూత్‌కో ప్రిసైడింగ్ ఆఫీసర్ (పీవో), ఓ ఏపీవో ఉంటారు. ఓపీవోలు 2,912 మంది విధులు నిర్వహిస్తారు. వెబ్‌కాస్టింగ్, సీసీ కెమెరాలు 2,338 ఏర్పాటు చేశారు. 194 లకేషన్‌లలో 390 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. మైక్రో అబ్జర్వర్లుగా 299 మందిని నియమించారు. అత్యవసర పరిస్థితుల్లో వినియోగించేందుకు 20% సిబ్బందిని రిజర్వ్‌లో ఉంచారు. పోలింగ్ సిబ్బంది అంతా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి పోలింగ్ సామగ్రితో తరలివెళ్లారు.

భద్రాద్రిలో 95 మంది అభ్యర్థుల భవితవ్యం...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో 95 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వీరి భవితవ్యం తేల్చేందుకు నేడు ఓటర్లు తీర్పు ఇవ్వనున్నారు. పోలింగ్ ప్రక్రియ నిర్వహణలో 1313 మంది పీవోలు, ఇంతే మొత్తం ఏపీవోలు, 2626 మంది ఓపీవోలు, 306 మంది మైక్రో అబ్జర్వర్లు, 2,398 బ్యాలెట్ యూనిట్లు, 1544 కంట్రోల్ యూనిట్లు, 1540 వీవీ ప్యాట్‌లు అందుబాటులో ఉంచారు. ఈవీఎం యంత్రాల పర్యవేక్షణకు ఈసీఐఎల్ నుంచి 15 మంది ఇంజనీర్లను ఆయా ప్రాంతాల్లో అందుబాటులో ఉంచారు.

ఇవి ఉండాలి...ఇవి ఉండొద్దు...

పోలింగ్ కేంద్రాలకు వెళ్లేటప్పుడు ఓటర్లు విధిగా ఓటర్ల స్లిప్పుతో పాటు ఎన్నికల సంఘం సూచించిన 15 గుర్తింపుకార్డుల్లో ఏదైనా ఒకటి వెంట తెచ్చుకోవాలి. పోలింగ్ కేంద్రంలోకి సెల్‌ఫోన్‌లు, మంచినీళ్ల బాటిళ్లు, మారుణాయుధాలు నిషిద్ధం. ఓటుహక్కు వినియోగించుకునేటప్పుడు సెల్ఫీలు, ఫొటోలు తీయడం నేరం.

ఇంకా కొనసాగుతున్న ప్రలోభాలు...

పోలింగ్ సమయం ఆసన్నమైనా ప్రలోభాలు తప్పట్లేదు. ఇప్పటికే రూ.500 మొదలు రూ.5000 వరకు ఓటర్లకు పంచారు. దూరప్రాంతాల నుంచి వచ్చేవారికి చార్జీలు సైతం కొన్ని ప్రాంతాల్లో ఇస్తున్నారు. నాన్‌లోకల్ వారికి కొందరు ఓటుకు వచ్చాక నగదు ఇస్తామంటున్నా...కొందరు ఇప్పటికే ఇచ్చేస్తున్నారు. పంపకాల్లో పోలింగ్‌బూత్‌ల విషయంలో ఇక్కట్లు ఏర్పడుతున్నాయి. పోల్ మేనేజ్‌మెంట్ విషయంలో ఒక పార్టీ ఒక ఏరియాలో సక్సెస్ అవుతుండగా...మరో పార్టీ మరో ప్రాంతంలో సమర్థవంతంగా పంపకాలు చేస్తోంది.

నియోజకవర్గాల వారీగా ఓటర్లు...

నియోజకవర్గం	పురుషులు	మహిళలు	మొత్తం
110- పినపాక (ఎస్టీ)	97821	100577	1,98,402
111- ఇల్లెందు (ఎస్టీ)	107909	111658	2,19,569
112- ఖమ్మం	154978	167969	3,22,996
113- పాలేరు	114134	122148	2,36,287
114- మధిర (ఎస్సీ)	107111	114206	2,21,326
115- వైరా (ఎస్టీ)	94057	99005	1,93,069
116- సత్తుపల్లి (ఎస్సీ)	118885	124225	2,43,118
117- కొత్తగూడెం	118385	125434	2,43,846
118- అశ్వారావుపేట (ఎస్టీ)	76193	79761	1,55,961
119- భద్రాచలం (ఎస్టీ)	71437	77220	1,48,661

రెజొనెన్స్ శ్రీనగర్ "విద్యార్థుల పిక్‌నిక్

నవతెలంగాణ-ఖమ్మం



నగరంలోని శ్రీనగర్‌కాలనీలోని రెజొనెన్స్ స్కూల్ విద్యార్థుల విహారయాత్ర, కార్తీకమాస వనసమారాధనను బుధవారం పాఠశాల డైరెక్టర్స్ కొండా శ్రీధర్‌రావు, కొండా కృష్ణవేణి విద్యార్థుల కేరింతల నడుమ భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను, మానసికోల్లాసాన్ని పెంపొందించే ఉద్దేశ్యంతో చెరుకూరి గార్డెన్స్‌లో విహారయాత్రను నిర్వహించామని, కార్తీక మాసంలో ఇలాంటివి ఏర్పాటు చేయడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని, విద్యార్థులను తరగతి గదులకే పరిమితం చేయకుండా శారీకర, మానసిక ఉల్లాసం కోసం, కలసిమెలసి ఉండటం, ప్రకృతిని ఆరాధించటం వంటి విషయాలపై అవగాహన కలిగించటం కోసం రెజొనెన్స్ స్కూల్ వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ రెజొనెన్స్ స్కూల్ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా నాణ్యమైన విద్యతోపాటు పిక్‌నిక్‌లు, ఫీల్డ్ ట్రిప్ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ నిరతంరం మంచి ప్రణాళికలతో విద్యార్థులను విజ్ఞానవంతులుగా చేస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు చిన్నారులకు వివిధ రకాల క్రీడలను నిర్వహించారు. స్వేచ్ఛా ప్రపంచంలోకి అడుగుపెట్టిన పిల్లలు ఉత్సాహంతో కేరింతలు కొట్టారు. పిల్లలు ప్రదర్శించిన నృత్యాలతో, ఆటపాటలతో, కేరింతలతో కార్యక్రమం ఆధ్యంతం ఆనందభరితంగా, ఎంతో ఉల్లాసంగా సాగింది. ఆటలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులను అందించి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యం.ప్రసన్నరావు ఉపాధ్యాయులు, ఉపాధ్యేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రం దాటి వెళ్లొద్దు

కలెక్టర్ గౌతమ్

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

ఎన్నికల విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బంది పోలింగ్ సామాగ్రితో పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న తరువాత ఎవరూ పోలింగ్ కేంద్రాలు దాటి వెళ్లొద్దని, అన్ని రకాల సౌకర్యాలను పోలింగ్ కేంద్రాల్లోనే ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ గౌతమ్ వివరించారు. మండల పరిధిలో పొన్నెకల్లులోని శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సామగ్రి అప్పగింత కార్యక్రమాన్ని సీపీ విష్ణు ఎస్.వారియర్‌తో కలిసి బుధవారం ఆయన పరిశీలించారు. పీఓ, ఏపీఓ, ఓపీఓలు విధులకు గైర్హాజరయిన వారు సస్పెండ్ అవుతారని వివరించారు. తమకు అప్పగించిన ఎన్నికల సామగ్రిని పూర్తిగా పరిశీలించుకోవాలని సూచించారు. ఎన్నికల విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల సిబ్బందికి ఏమైనా సందేహాలు ఉంటే సెక్టోరియల్ అధికారులకు ఫోన్ చేసి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏమైనా ఘర్షణ వాతావరణం, గొడవలు అయ్యే అవకాశం ఉంటే దగ్గరలో ఉన్న పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు.

మానవత్వాన్ని చాటుకున్న కంభంపాటి సత్యనారాయణ

నవతెలంగాణ-ముదిగొండ



మండల పరిధిలో అమ్మపేట గ్రామానికి చెందిన పేద విద్యార్థి ఎంబిబిఎస్ చదువుతున్న ఊటుకూరి అశ్వితకు పవర్ మేక్ కంపెనీ ఉపాధ్యక్షులు కంభంపాటి సత్యనారాయణ వితరణ చేసిన రూ 50 వేలు ఆర్థిక సాయం చెక్కును సిపిఐ(ఎం) మండల నాయకులు మర్లపాటి వెంకటేశ్వరరావు అమ్మపేట గ్రామాన్ని బుధవారం సందర్శించి అశ్విత తల్లి రేణుకకు అందజేశారు. గత సంవత్సరం నిరుపేద విద్యార్థిని అశ్విత చదువులో అత్యంత ప్రతిభ కనబరిచి ఎంబిబిఎస్ ఉచితంగా సీటు సంపాదించి హైదరాబాదులో చదువుతుంది. ఆమె చదువుకి పేదరికం అడ్డురావడంతో స్పందించిన కంభంపాటి సత్యనారాయణ గత ఏడాది రూ.50 వేల ఆర్థిక సాయం చేసి ఔదార్యాన్ని చాటుకున్న విషయం విదితమే. అశ్విత ఎంబిబిఎస్ చదువు పూర్తయ్యే వరకు ప్రతి ఏడాది రూ.50 వేలు అందజేస్తానని హామీ ఇచ్చిన కంభంపాటి హామీలో భాగంగా ఈ ఏడాది చెక్కును అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఎవరు ఎటు పోతే నాకెందుకులే అనుకునే ఈరోజుల్లో తన కూతురు చదువుకు లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన కంభంపాటి సత్యనారాయణ, మర్లపాటి వెంకటేశ్వరావుకు అశ్విత తల్లి రేణుక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రావులపాటి స్వరాజ్, సిపిఐ(ఎం) గ్రామశాఖ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వరరావు, సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్ ఊటుకూరి గోపయ్య, నాయకులు ఊటుకూరి యాలాద్రి, మునగాల గురవయ్య, ఊటుకూరి రామారావు, డేగల లక్ష్మణ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు శాసనసభ ఎన్నికల పోలింగ్

- సర్వం సిద్ధం చేసిన అధికారులు
- ఐదు నియోజకవర్గాల్లో 966439 మంది
- ఓటు హక్కును వినియోగించుకోనున్న ప్రజలు
- పోటీలో ఉన్న 95 మంది అభ్యర్థులు
- ప్రభావిత ప్రాంతంలో 7 గంటల నుంచి 4 గంటల వరకు పోలింగ్





నవతెలంగాణ-పాల్వంచ

గురువారం 30వ తేదీన జరగనున్న శాసనసభ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎన్నికల ప్రక్రియకు సర్వం సిద్ధం చేశారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పరిధిలో 966439 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగానికి 1098 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. తీవ్రవాద ప్రభావిత ప్రాంతంలో పోలింగ్ ప్రక్రియ ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు జరగనుంది. ఓటర్లు సమయం ముగిసే వరకు వేచి ఉండకుండా సకాలంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అలా విజ్ఞప్తి చేశారు. ఐదు నియవర్గాల పరిధిలో 95 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు చెప్పారు. పోలింగ్ విధులు నిర్వహించి సిబ్బంది బుధవారం మెటీరియల్తో పోలింగ్ కేంద్రాలకు చేరుకొని ఏర్పాటు చేశారని తెలిపారు. ఉదయం 5:30 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని ముందస్తుగా మాకు పోలింగ్ నిర్వహిస్తారని చెప్పారు. ఏజెంట్లు సమక్షంలో మాకు పోలింగ్ నిర్వహించిన తదుపరి ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభం అవుతుందని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో సీసీటీవీలో వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షణ చేయనున్నట్లు చెప్పారు. 750 వీల్ చైర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వృద్ధులు, బాలింతలు, వికలాంగులను పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు ప్రత్యేక ఆటోలు ఏర్పాటుతో పాటు సహాయకులను నియమించినట్లు తెలిపారు. రిజర్వులో ఈవీయంలో యంత్రాలు అందుబాటులో ఉంచామని ఎక్కడైనా సమస్య వస్తే తక్షణమే సెక్టార్ అధికారులు ఈవీఎంత్రాలు అందజేస్తారని తెలిపారు. ఏబీఎస్ యంత్రాలు పర్యవేక్షణకు ఈసీఐఎల్ నుండి 15 మంది ఇంజనీర్లు ఆయా ప్రాంతాల్లో అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. పోలింగ్ ప్రక్రియ నిర్వహణలో 1313 మంది పీఓలు 1313 మంది ఏపీవోలు 2626 మంది ఓపీఓలు 306 మంది మైక్రో అబ్జర్వర్స్ పాల్గొంటున్నట్లు చెప్పారు. 2398 బ్యాలెట్ యూనిట్లు 1544 కంట్రోల్ యూనిట్లు 1540 వీ ప్యాట్లు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ఓటర్లు ఓటు హక్కు వినియోగానికి ఓటర్లు స్లిప్పులతో పాటు ఎన్నికల సంఘం సూచించిన 15 గుర్తింపు కార్డులో ఏదేని 1 వెంట తెచ్చుకోవాలని తెలిపారు. ఓటు హక్కు వినియోగం రహస్యమని బహిర్గతం చేయరాదని తెలిపారు. పోలింగ్ కేంద్రంలోకి సెల్ ఫోన్లు, మంచినీళ్ల, బాటిళ్ల, మారనాయుధాలు తీసుకెళ్లడం నిషేధమని తెలిపారు. సెల్ఫీలు తీయడం ఫోటోలు తీయడం నేరమని చెప్పారు. లక్ష్మీదేవిపల్లి రామచంద్ర డిగ్రీ కళాశాల ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి ఎన్నికల విధులకు హాజరవుతున్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎస్పీ డా.వినీత్.జి సూచనలు చేశారు. ఎక్కడ కూడా సమస్య రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని శాంతిభద్రతలను కాపాడాలని పోలీసులకు ఆదేశించారు. సమస్య ఆత్మక ప్రాంతంలో ఎప్పటికప్పుడు నిఘా ఉంచుతూ పోలింగ్ ప్రశాంతంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బుధవారం రామచంద్ర కాలేజీలో పోలింగ్ మెటీరియల్ను సిబ్బందికి అందజేసి పోలీస్ స్టేషన్లకు వెళ్లే విధంగా చర్యలు తీసుకున్నారు. జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ప్రియాంక అలా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ నుండి పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.



100 శాతం ఓటు ఉపయోగించుకోవాలి

- లా అండ్ ఆర్డర్ సమస్యను సృష్టిస్తే కఠిన చర్యలు
- రిటర్నింగ్ అధికారి ప్రతిక్ జైన్



నవతెలంగాణ-మణుగూరు

110 పినపాక నియోజకవర్గం ప్రజలు 100శాతం ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రజలందరూ ప్రశాంతంగా ఓటును ఓటు వేయాలని రిటర్నింగ్ అధికారి ప్రతీక్ జైన్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక జడ్పీ కో ఎడ్యుకేషన్ పాఠశాలలో విలేకరులతో మాట్లాడుతూ పినపాక నియోజకవర్గంలో మొత్తం పోలింగ్ స్టేషన్స్ 244 ఉన్నాయన్నారు. జనరల్ పోలింగ్ స్టేషన్స్ 241 కొత్తగా మూడు యాడ్ చేశామన్నారు. మొత్తం 244 పోలింగ్ స్టేషన్లో ప్రజలు ఓటును వినియోగించుకోనున్నారని అన్నారు. పినపాక నియోజకవర్గం మొత్తం పోలింగ్ సిబ్బంది 1156 మంది ఎల్డబ్ల్యూఈ 120 పోలింగ్ కేంద్రలకు 8 మంది చొప్పున బలగాలు కేటాయింపు జరిగిందన్నారు. మిగతా పోలింగ్ కేంద్రలకు ఒక్కొక్కరు చొప్పున కేటాయించమన్నారు. ఆళ్లపల్లి 11 పోలింగ్ కేంద్రలు, పురుషులు ఓటర్స్ 4372, మహిళా ఓటర్స్ 4309 టోటల్ 8682 ఓటింగ్ వినియోగించుకోనున్నారని అన్నారు. అశ్వాపురం మండలం 41 పోలింగ్ కేంద్రలు, పురుషులు ఓటర్స్ 15661, మహిళ ఓటర్స్ 16449 మొత్తంగా 32110 తెలిపారు. బూర్గంపాడు మండలం 57 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని అన్నారు. మొత్తం 48645 ఇందులో పురుషులు 23957, మహిళా ఓటర్స్ 24686 కలిగి ఉన్నారని అన్నారు. గుండాల మండలం 17 పోలింగ్ కేంద్రలు మొత్తం ఓటర్స్ 12656, పురుషులు 6382, మహిళలు6274 ఓటర్స్ అన్నారు. కరకగూడెం పోలింగ్ కేంద్రాలు 14, మొత్తం ఓటర్స్ 12552, పురుషులు 6291, మహిళలు 6261 మొత్తం ఓటింగ్ ఉన్నదన్నారు. మణుగూరు మండలం 66 పోలింగ్ కేంద్రాలు మొత్తం ఓటర్స్ 57498, ఇందులో పురుషులు 28356 ఓట్లకు హాజరుకానున్నారని తెలిపారు. మహిళలు 29140, పినపాక మండలం 38 పోలింగ్ కేంద్రాలు మొత్తం ఓటర్స్ 26260 ఇందులో పురుషులు 12802, మహిళలు 13458, పినపాక నియోజకవర్గం మొత్తం ఏడు మండలాలకు గాను నియోజకవర్గ ఓటర్స్ 198402, ఏడు మండలాలకు గాను మూడు ఫ్లైయింగ్ స్క్వార్డ్ టీంలు ఉంటాయి. ఒక్కొక్క టీంలో నలుగురు సభ్యులు ఉంటారని తెలిపారు.



అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం

- భారీగా మోహరించిన సిఆర్పిఎఫ్ బలగాలు

నవతెలంగాణ-దుమ్ముగూడెం

నేడు జరిగే అసెంబ్లీ ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఎన్నికల సిబ్బంది ఈవిఎం ప్యాడ్, తదితర సామగ్రితో బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు చేరుకున్నారు. మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన మొత్తం 40 పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగివచుకోనున్నారు. ఉదయం 7 గంటల నుండి ఎన్నికల పక్రియ ప్రారంభం అయి సాయంత్రం నాలుగు గంటలతో ముగుస్తుంది. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎన్నికల నిర్వహణ కోసం ఒక్కో పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ప్రిసైడింగ్ అధికారితో పాటు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారి ఇద్దరు ఓపిఓలను నియమించారు. వీరితో పాటు సెక్టోరియల్ అధికారులుగా ఎంపిడిఓ ముత్యాలరావు, రాజ్ సుహాస్, నవీన్ కుమార్, రాజేశ్వరి, రమేష్, రాములు 6 రూట్లలో ఎన్నికల సరళిని పర్యవేక్షించనున్నారు.

భారీగా పోలీస్ బలగాల మోహరింపు : నేడు జరిగే ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసు కోకుండా సిఐ దోమల రమేష్ అద్వర్యంలో బందోబస్తు పర్యవేక్షిస్తున్నారు. సమస్యాత్మక ప్రాంతం కావడంతో సుమారు 6 కంపెనీలకు చెందిన 450 మంది సిఆర్పిఎఫ్ బలగాలు పెద్ద ఎత్తున మోహరించాయి. అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకోవడంతో పాటు పలువరి పై ఇప్పటికే బైండోవర్ కేసులు సైతం నమోదు చేశారు. జిల్లా ఎస్పీ వినీత్ జీ సైతం పోలీసులను అప్రమత్తం చేస్తున్నారు.



జిల్లాలో 4 గంటల వరకే పోలింగ్

- సమస్యాత్మక నియోజక వర్గాల గుర్తింపు

నవతెలంగాణ-కొత్తగూడెం

రాష్ట్ర ఎన్నికల సంఘం రాష్ట్రంలో సమస్యాత్మాక నియోజక వర్గాలను గుర్తించింది. శుక్రవారం జరుగనున్న ఎన్నికల సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 5 నియోజక వర్గాలలో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేశారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక నియోజకవర్గాలు గుర్తించారు. ఈ నియోజక వర్గాలలో ఒక గంట ముందుగానే పోలింగ్ ముగియనుంది. తెలంగాణ రాష్ట్రంలోని 13 నియోజక వర్గాలలో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ఉంటుంది. తెలంగాణలోని సిర్పూర్, చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్, మంథని, భూపాలపల్లి, ములుగు, పినపాక, ఇల్లందు, కొత్తగూడెం, అశ్వారావుపేట, భద్రాచలం నియోజకవర్గాలు ఉన్నాయి. ఈ సమస్యత్మాక నియోజక వర్గాల్లో సాయంత్రం 4 గంటలకే పోలింగ్ ముగుస్తుంది. మిగిలిన చోట ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నారు. రాష్ట్రంలో 13 నియోజక వర్గాలు ఉండగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 5 నియోజక వర్గాలు ఉన్నాయి. సమస్యాత్మక నియోజకవర్గాలపై పోలీసులు నిఘా కట్టుదిట్టం చేశారు. ఓటర్లు సమయాన్ని గుర్తించి నిర్దేశించిన సమయంలోనే ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారులు కోరుతున్నారు.

నవతెలంగాణ 6
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం | నవంబర్ 30-2023 | www.navatelangana.com

ఎన్నికలకు సర్వం సిద్ధం..

- ఉదయం 7 గంటలు 4 గంటలు వరకు పోలింగ్
- మొత్తం ఓట్లు 1,55,961
- 184 పోలింగ్ కేంద్రాలు
- పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామగ్రి పంపిణీ
- బుధవారం సాయంత్రానికే బూత్‌లకు చేరిన సిబ్బంది



నవతెలంగాణ-అశ్వారావుపేట

ఉదయం 7 గంటలు నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు మాత్రమే అశ్వారావుపేట నియోజకవర్గం లో పోలింగ్ జరుగుతుందని రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి.రాంబాబు తెలిపారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ మండలాలు ఉన్నాయి.

నియోజకవర్గంలో మొత్తం ఓట్లు 1,55,961 ఓట్లు ఉండగా, అందులో పురుషులు 76,193, మహిళలు 79,761, ఇతరులు 7 ఓట్లు ఉన్నాయి. మొత్తం 124 పోలింగ్ స్టేషన్లలో 184 పోలింగ్ బూత్‌లు ఉన్నాయి. నక్సల్స్ ప్రభావిత పోలింగ్ కేంద్రాలు 3, క్రిటికల్ కేంద్రాలు ఏడు ఉన్నాయి. ఒక్కో పోలింగ్ కేంద్రానికి నలుగురు చొప్పున, మావోయిస్టు ప్రభావిత కేంద్రాలలో ఒక్కో కేంద్రానికి 8 మంది చొప్పున, వెయ్యి ఓట్లు దాటిన 54 కేంద్రాలలో అదనంగా ఒక్కో సిబ్బంది చొప్పున మొత్తం 771 మంది పోలింగ్ సిబ్బంది కేటాయించినారు.

440 మంది లోకల్ పోలీస్, 6 కేంద్ర బలగాల సిబ్బంది విధులు నిర్వర్తి స్తున్నారు. ఇవి కాక ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, రూట్ అధికారులు అదనంగా ఉంటారు. క్రిటికల్, మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాలు అశ్వా రావుపేట మండలం కావడిగుండ్ల, కన్నాయిగూడెం, గాండ్లగూడెం, రామ న్నగూడెం పోలింగ్ కేంద్రాలు, దమ్మపేట మండలంలోని రెడ్వాలపాడు, మొద్దులగూడెం(105.106), పోలింగ్ కేంద్రాలుగ గుర్తించారు.

ప్రశాంతంగా పోలింగ్ మెటీరియల్ పంపిణీ

అశ్వారావుపేట నియోజక వర్గంలోని 184 పోలింగ్ బూత్‌లు విధులు నిర్వర్తించే పోలింగ్ సిబ్బందికి బుధవారం వ్యవసాయ కళాశాల ఆవరణలో రిటర్నింగ్ అధికారి పి.రాంబాబు ఆధ్వర్యంలో పోలింగ్ సామగ్రి పంపిణీ చేసారు. 184 మంది పీఓలకు 184 ఈవీఎంలు అందజేసారు. మెటీరియల్ పంపిణీ కోసం పది ఎన్నికల సామగ్రి కౌంటర్లను ఏర్పాటు చేసారు. పోలింగ్ సిబ్బందికి ఓటర్ల జాబిత, ఈవిఎంలు, ఈవి ప్యాడ్‌లు, ఇతర సామగ్రిని పంపిణీ చేసారు. పోలింగ్ సిబ్బందిని నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోని 184 బూత్ లకు పోలింగ్ సిబ్బందిని ప్రత్యేకంగా ఏర్పాటు' చేసిన వాహనాల్లో ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలించారు. ప్రత్యేక అవసరాలకోసం అదనంగా ఈవీఎంలు, ఈవీ ప్యాడ్‌లు, కొందరు సిబ్బందిని రిజర్వ్‌లో ఉంచారు. పోలీసులు మెటీరియల్ పంపిణీ బుధ, గురువారం జరిగే ఎన్నికల సందర్భంగా ఆయా పోలింగ్ కేంద్రాలలో భద్రత కోసం సిబ్బందిని నియమించారు.

ఓట్ల లెక్కింపు కేంద్రం తనిఖీ

నవతెలంగాణ-పాల్వంచ



కలెక్టర్ ప్రియాంక అలా, ఎస్పి డాక్టర్ వినీత్ పాల్వంచ అనుబోస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓట్ల లెక్కింపుకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రాల్లో ఓట్ల లెక్కింపుకు టేబుల్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. లెక్కింపు కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేయనున్నట్లు చెప్పారు. లెక్కింపు కేంద్రంలో ఐరన్ మెష్ ఏర్పాటు చేయాలని చెప్పారు. వాహనాలు నిర్దేశించిన స్థలంలో నిలుపుదల చేయు విధంగా సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. కేంద్రంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు. ఏర్పాట్లు పర్యవేక్షణకు ఆర్అండ్‌బి ఈఈ, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారిలకు బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన తదుపరి రిసెప్షన్ కేంద్రాల నుండి అత్యంత పటిష్ట భద్రతతో స్ట్రాంగ్ రూముకు ఈవిఎంలు తరలించనున్నట్లు చెప్పారు. పాల్వంచ మున్సిపల్ కమిషనర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న అధికారులు

నవతెలంగాణ-పినపాక



తెలంగాణ వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొన్న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహించేందుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. పినపాక నియోజకవర్గం పినపాక మండలంలో పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ అధికారులు పోలీస్ బందోబస్తు నడుమ వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు బుధవారం సాయంత్రం చేరుకున్నారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరగనుంది. పినపాక మండలంలో 38 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొత్తం ఓటర్స్ 26,260 ఉండగా, ఇందులో పురుషులు 12,802, మహిళలు 13,458 ఓటు హక్కు వినియోగించుకొనున్నారు.

సంత వ్యాపారులకు మావోయిస్టుల హెచ్చరిక

నవతెలంగాణ-దుమ్ముగూడెం

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికలను బహిష్కరించాలని మండలంలో పలు ప్రాంతాలలో కరపత్రాలు వదిలిన మావోస్టులు తమ ఉనికిని చాటు కునేందుకు పలు సంఘటనలకు పాల్పడుతున్నారు. చర్ల మండలంలో లారీలో ఉన్న ధాన్యాన్ని దించి లారీ తగుల పెట్టిన మావోయిస్టులు బుధవారం సంత వ్యాపారులకు హెచ్చరికలు జారీ చేయడంతో ఎజన్సీ ఒక్క సారిగా ఉలిక్కి పడింది. చత్తీష్‌ఘడ్‌లోని గొల్లపల్లి సంతకు వాపారస్తులు రెండు టాటా ఏసిలు, మూడు అప్పీ ఆటోలు, 5 ద్విచక్రవాహనాల పై వెళుతున్న సమయంలో బట్టిగూడెం వద్ద వాహనాలు ఆపి వారి అడవిలోకి తీసుకు వెళ్లి వ్యాపారులు తీసుకు వెళుతున్న సామగ్రిని పరిశీలించి వదిలి వేశారు. సిఆర్‌పిఎఫ్ బేస్ క్యాంపులకు నిత్యావసరాలు వంటివి సరఫరా చేయవద్దని హెచ్చరిక చేశారు. ఆ సమయంలో బండి పై వస్తున్న ఓ వ్యాపారి మావోయిస్టులను చూసి వెనుతిరిగి వస్తున్న సమయంలో మావోయిస్టులు అతనిని వెంబడించినట్లు సమాచారం.

2న అండర్-14 బాలబాలికల ఖో ఖో ఎంపికలు

నవతెలంగాణ-కొత్తగూడెం

ఉమ్మడి ఖమ్మం జిల్లా అండర్-14 బాలబాలికల ఖోఖో ఎంపికలు డిసెంబర్ 2వ తేదీన ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించనున్నరని ఉమ్మడి జిల్లాల విద్యాశాఖాధికారులు ఇ.సోమశేఖరశర్మ, ఎం.వెంకటేశ్వరాచారి ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలలో పాల్గొనే ఆసక్తి గల అండర్-14 ఖోఖో క్రీడాకారులు డిసెంబర్ 2వ తారీఖు ఉదయం 9 గంటలకు సర్దార్ పటేల్ స్టేడియం ఖమ్మంలో హాజరు కావాలని ఈ పోటీల్లో పాల్గొనే అండర్ 14 క్రీడాకారులు 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతూ 1జనవరి 2010 తరువాత జన్మించిన వారు అర్హులని చెప్పారు. తెలిపిన ధృవీకరణ పత్రములు తీసుకొని రాని వారిని ఎట్టి పరిస్థితులలోనూ ఎంపికలకు అనుమతించబడరని ఉమ్మడి ఖమ్మం జిల్లా పాఠశాలల క్రీడా కార్యదర్శులు కె.నర్సింహమూర్తి, స్టెల్లా ప్రేమ్ కుమార్‌లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ఉన్నటువంటి వ్యాయామ ఉపాధ్యాయులు, వ్యాయామ దర్శకులు అందరూ కూడా ఈ నియమ నిబంధను పాటిస్తూ క్రీడాకారులు హాజరు అయ్యేలా చూడాలని కోరారు. మరిన్ని వివరాలు తెలుసుకునేందుకు 918019952592, 7989731339 ఈ నెంబర్లకు ఫోన్ చేయగలరని కోరారు.

ఇల్లందులో అంతా సిద్ధం...

- పోటీ చేసే అభ్యర్థులు 20 మంది
- ఓటర్లు 2,19,569
- పోలింగ్ కేంద్రాలు 241, సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌లు 48
- బ్యాలెట్ యూనిట్‌లు 602 : పోలింగ్ సిబ్బంది, పోలీసులు 2,500
- ఉదయం 7 నుండి 4 వరకే పోలింగ్

నవతెలంగాణ-ఇల్లందు

2023 అసెంబ్లి ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశామని రిటర్నింగ్ అధికారి కాశయ్య తెలిసారు. సమస్యాత్మక నియోజకవర్గం అయినందున నేడు గురువారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటలవకే పోలింగ్ ఉంటుందని తెలిపారు. నియోజకవర్గంలో 20 మంది అభ్యర్థులు పోటి చేస్తున్నారు. ఇల్లందు, టేకులపల్లి, కామేపల్లి, గార్ల, బయ్యారం మండలాలు, ఇల్లందు మున్సిపాలిటీ పట్టణంలో 241 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పోలింగ్ ఆఫీసర్లు 300, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లు 300, ఓపిఓలు 600, సెక్టార్ ఆఫీసర్లు 32, పోలీసులు 600,మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది కలిపి మొత్తం 2,480 మంది విధుల్లో పాల్గొననున్నారు. బ్యాలెట్ యూనిట్‌లు 602, కంట్రోల్ యూనిట్‌లు 428, వివి ప్యాడ్‌లు 345. దీనికోసం పట్టణంలో సింగరేణి ఆటస్థలంలో భారీ టెంట్లు వేశారు. 37 రూట్లను 26 సెక్టార్లుగా విభజించారు. 41 ఆర్టీసి బస్సుల ద్వార సిబ్బందికి పోలింగ్ సామగ్రి పంపిణీ చేసి తరలిస్తున్నారు. 48 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు ఉన్నట్లు గుర్తించారు. నియోజకవర్గంలో సుమారు 600 మంది పోలీసులతో పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు.



నియోజకవర్గంలో 2,19,569 ఓటర్లు : మహిళా ఓటర్లే అధికం

నియోజకవర్గంలో 2,19,569 ఓటర్లు ఉన్నారు. ఇందులో మహిళలు లక్షా 11వేల 658. పురుషులు లక్షా 7వేల 909 మంది. ఇల్లందు మండలంలో 78,510 మంది ఓటర్లు, టేకులపల్లిలో 39,965, బయ్యారం మండలంలో 36,985, కామేపల్లి మండలంలో 34, 364, గార్లలో 29,745 మంది ఓటర్లు ఉన్నారు. నియోజకవర్గం వ్యాపితంగా పోలింగ్ కేంద్రాలు 241 కాగా ఇందులో 1నుండి 43వరకు బయ్యారం, 44 నుండి 130ఇల్లందు, 134 న్నుఒ 174 టేకులపల్లి, 175 నుండి 205 గార్ల, 206 నుండి 241 వరకు కామేపల్లి మండాలు ఉన్నాయి. ఇల్లందు నియోజకవర్గం సమస్యాత్మక ప్రాంతం అయినదున పోలింగ్ ఉదయం 7 గంటలకు ప్రారంభమై 4వరకు కొనసాగనుంది.

పోలింగ్‌కి పూర్తి అయిన ఏర్పాట్లు

నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి



ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనది, రహస్యమైనది. ఓటు వేసేందుకు ఓటర్లుకు అన్ని సౌకర్యాలను అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మండలంలో పది పంచాయతీలకు గాను 20 పోలింగ్ కేంద్రాలలో ఈవీయంలు ఏర్పాటు చేసి పోలింగ్ బూత్‌లు పరిసర ప్రాంతాలలో సీసీ కెమెరాలకు ఏర్పాటు చేసి 144 సెక్షన్ విధించారు. మండలంలో మొత్తం 16550 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు సిద్దంగా వున్నారు. మండలంలో పోలింగ్ జరిగేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్ షాహిన ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన దగ్గర నుండి రాత్రి పగలు అనే తేడా లేకుండా మండలంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎంతో చాకచక్యంగా విధులు నిర్వహిస్తున్నారు. పోలింగ్ ముగిసే వరకు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు శాఖ చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు. ఓటర్లు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని పోలింగ్ కేంద్రల దగ్గర 144 సెక్షన్ అమల్లో వుంటుందని ఎవరైనా రూల్సుకి అతిక్రమించినట్లు అయితే వారిపై చట్టపరంగా చర్యలు వుంటుయి అని ప్రజలు అందరూ శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. ఓటర్లుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికల అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారని తెలియజేశారు.



నేడే పోలింగ్...

- 14 మంది పోటీదారులు
- 50 వేలు ఓట్లు తెచ్చుకున్న వాళ్ళే విజేతలు

నవతెలంగాణ-అశ్వారావుపేట

ఎన్నికల సమరంలో చివరి ఘట్టం పోలింగ్ ఘడియ రానే వచ్చింది. 2023 సాదారణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ గురువారం జరగనుంది. అశ్వారావుపేట గిరిజన అసెంబ్లీ స్థానానికి ఈ సారి 14 మంది తల పడుతున్నారు. ఇందులో సీపీఐ(ఎం), కాంగ్రెస్, బీఆర్ఎస్, బీఎస్పీ జాతీయ పార్టీల అభ్యర్థులతో పాటు ప్రాంతీయ పార్టీల, స్వతంత్ర అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఈ 14 మందిలో ఎవరు 50 వేలు ఓట్లు తెచ్చుకుంటా రో వారే విజేతలు అయ్యే అవకాశం ఉంది. 2009లో 1,53,271 ఓటర్లకు గాను 1,25,344 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ఈ ఎన్నికల్లో 10 మంది పోటీ పడగా 46,187 ఓట్లు పొందిన కాంగ్రెస్ అభ్యర్థి వగ్గెల మిత్ర సేన సమీప అభ్యర్థి పాయం వెంకయ్య పై 5,111 ఓట్లు మెజార్టీ తో విజయం సాధించారు. 2014లో 1,67,503 ఓటర్లకు గానూ 1,43,782 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో 15 మంది పోటీ పడగా 49,546 ఓట్లు పొందిన వైఎస్ఆర్సీపీ అభ్యర్థి తాటి వెంకటేశ్వర్లు తన సమీప ప్రత్యర్థి మెచ్చా నాగేశ్వరరావు పై 930 ఓట్లుతో మాత్రమే గెలుపొందారు.

2018లో 1,43,960 మంది ఓటర్లకు గానూ 1,24,747 మంది ఓటర్లు పోలింగ్‌లో పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో 12 మంది తల పడగా 61,124 ఓట్లు పొందిన టీడీపీ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు తన సమీప ప్రత్యర్థి తాటి వెంకటేశ్వర్లు పై 13,117 ఓట్లు ఆధిక్యంతో విజయం సాధించారు. ప్రస్తుతం 2023 ఎన్నికల్లో 1,55,961 మంది ఓటర్లుగా నమోదు అయ్యారు. గత ఎన్నికల ఫలితాలు ప్రకారం ఈ ఎన్నికల్లో ఎవరైతే 50 వేలు పైగా ఓట్లు పొందుతారో వారే విజేతలు అవుతారు.

పోలింగ్ కేంద్రాలకు చేరిన సిబ్బంది

నవతెలంగాణ-ఖమ్మం రూరల్

అధికారులు ఎన్నికలకు సమాయత్తమయ్యారు. ఎన్నికల కోసం పోలింగ్ సామగ్రిని బుధవారం పోలింగ్ కేంద్రాలకు తరలించారు. పాలేరు నియోజకవర్గంలో మొత్తం రూట్లు-27, పోలింగ్ కేంద్రాలు- 289, "పోలింగ్ సిబ్బంది-1,445 మంది (పీఓలు 289, ఏపీఓలు 289, ఓపీఓలు 578, మైక్రో అబ్జర్వర్లు 289 మంది), "పాలేరు నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,36,287 మంది(పురుషులు:1,14,134 మంది, స్త్రీలు:1,22,148 మంది, ఇతరులు 5 మంది),

"బరిలో నిలిచిన అభ్యర్థులు 37 మంది

"మండల పరిధిలో పొన్నెకల్లులోని శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి ఈవీఎంలను తీసుకొచ్చి పోలింగ్ సిబ్బందికి అప్పగించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎన్నికల అధికారులు పోలింగ్ సిబ్బందికి ఎన్నికల విధులు, పోలింగ్ కేంద్రాలను కేటాయించారు. అధికారులు అప్పగించిన ఎన్నికల సామగ్రిని పోలింగ్ సిబ్బంది సరి చూసుకొని, తమకు అప్పగించిన ఎన్నికల సామగ్రితో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులు, ఇతర వాహనాల్లో పోలింగ్ కేంద్రాలకు బయలుదేరారు. ఆర్ట్ రాజేశ్వరీ, ఏఈఆర్వో రామకృష్ణ పోలింగ్‌కి సంబంధించి పలు సూచనలు చేశారు. విధుల్లో ఏమాత్రం అజాగ్రత్తగా ఉండకూడని వివరించారు. మధ్యాహ్నం తరువాత పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు బయలు దేరి వెళ్లారు. సాయంత్రానికి పోలింగ్ సిబ్బంది అందరూ ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లో అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.





తనిఖీల్లో పట్టుబడిన నగదు తిరిగి అప్పగింత

నవతెలంగాణ-ఆళ్ళపల్లి

ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీల్లో పట్టుబడిన నగదును ఎన్నికల ప్రత్యేక ఫ్లయింగ్ స్క్వాడ్ ఇంచార్జ్ గణేష్ నాయక్ బాధితులకు తిరిగి అప్పగించినట్లు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 21న ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీల్లో కాచనపల్లి గ్రామం చెక్ పాయింట్ వద్ద 2 లక్షల నగదు పట్టుబడిన విషయం తెలిసిందే. పట్టుబడిన నగదుకు సంబంధించిన ఆధారాలు బాధితుడి వెంట లేకపోవడంతో నగదును సీజ్ చేసి, కలెక్టరేట్ కు రిపోర్ట్ ఇవ్వడం జరిగిందన్నారు. ఆ 2 లక్షల నగదుకు సంబంధించిన ఆధారాలను సమర్పించి కలెక్టర్ వద్ద నుండి సొమ్ముకు రిలీజ్ ఆర్డర్ తీసుకోవడం జరిగిందన్నారు. దీంతో ఆ నగదును సంబంధిత వ్యక్తికి తిరిగి బుధవారం అప్పగించడం జరిగిందని చెప్పారు.

సమస్యలను తీర్చగల సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించండి : కే.బ్రహ్మాచారి

నవతెలంగాణ-చెర్ల

ప్రజా సమస్యలను తీర్చగల సమర్థవంతుడైన సీపీఐ(ఎం) భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జిల్లా కమిటీ సభ్యులు కే. బ్రహ్మాచారి, రేపాకుల శ్రీనివాస్ అన్నారు. ఈరోజు జరిగే సర్వత్రిక ఎన్నికల్లో సుమారు 20 సంవత్సరాల నుండి ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజల్లోనే ఉన్న పుల్లయ్యను గెలిపించడం వలన భద్రాచలం నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందడానికి దోహదపడుతుందని వారు తెలిపారు. మండలంలో ఫైర్ స్టేషన్ నిర్మాణం, డిగ్రీ కాలేజీ ఏర్పాటు, ఐటిఐ కాలేజీ స్థాపించడం, జీవో నెంబర్ 3 పునర్ధరణ, వలసవాది ఆదివాసీలకు కుల ధ్రువీకరణ పత్రాలు, సాగు, తాగునీరు విద్యా వైద్యం సక్రమంగా ఇచ్చేందుకు ప్రభుత్వంపై పోరాడే లక్ష్యంతో ఎన్నికల బరిలో దిగిన కారం పుల్లయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. అక్రమ సంపాదన లక్ష్యంగా నిత్యం దందాలు చేస్తూ ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి డబ్బు సంపాదనలో ఉన్న వారిని తిరస్కరించి ప్రజా సంక్షేమానికి పాటుపడే కారం పుల్లయ్యను గెలిపించాలని వారు కోరారు.

18న శ్రీసుబ్రమ్మణ్య కళ్యాణం

నవతెలంగాణ-కొత్తగూడెం

కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని బూడిద గడ్డలో గల శ్రీ లక్ష్మీగణపతయేయ శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయంలో డిసెంబర్ 18న శ్రీ సుబ్రమ్మణ్య కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కాళీ ఉపాసకులు శ్రీ నరేంద్రభవానీ స్వామి తెలిపారు. 18 వ తేదీ సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు, మధ్యాహ్న అన్నదాన కార్యక్రమం ఉంటుందని, కావున ప్రజలు తప్పకుండా రావాలని కోరారు.



అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న

బాణాల శంకరాచారి

నవతెలంగాణ-మధిర

అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న అనివినాయక ఆలయ కమిటీ చైర్మన్ బాణాల శంకరాచారి అన్నారు. మధిర మెయిన్ రోడ్‌లోని వినాయక గుడి వద్ద అన్నదాన దాతలు దోసపాటి ప్రభాకర్‌రావు వారి కుమారుడు విజయ్, పడిగల నాగార్జున, ప్రియాంక, వెంకటరమణ వారి ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం మధిర వినాయక ఆలయ కమిటీ చైర్మన్ బాణాల శంకరాచారి ప్రారంభించారు. ఈ సందర్భంగా వినాయక ఆలయ కమిటీ చైర్మన్ బాణాల శంకరాచారి మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్ని దానాలలో కల్లా అన్నదానం మిన్న అని అన్నదాతలను అభినందించారు. ప్రతి ఒక్కరూ పుట్టినరోజు, పెళ్లిరోజు, గహప్రవేశం సందర్భంగా వినాయకుని గుడి వద్ద అన్నదాన కార్యక్రమంనకు ఆర్థిక సహకారం అందించవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో దోసపాటి ప్రభాకర్‌రావు, విజయ్, పడిగల నాగార్జున, ప్రియాంక, వెంకటరమణ, రవి శాస్త్రి, వలిశెట్టి శ్రీను, కోన జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



నండూరి ప్రసాద్‌రావుకు నివాళులు

నవతెలంగాణ-మధిర

మధిర బోడో పూడి భవనం నందు బుధవారం నండూరి ప్రసాదరావు వర్థంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తూ సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) అఖిలభారత నాయకులు ఎం. సాయిబాబా, బీ. వెంకట్‌లు హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శి కళ్యాణపు వెంకటేశ్వరరావు, సీపీఐ(ఎం), సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం నరసింహారావు, పట్టణ కార్యదర్శి మండవ ఫణీంద్ర కుమారి, మండల కార్యదర్శి మంద సైదులు, డివైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద్దల ప్రభాకర్, సిఐటియు నాయకులు పడకండి మురళి, మధు, విల్సన్, ఫాతిమా, వాసిరెడ్డి సుందరయ్య, తేలబ్రోలు రాధాకృష్ణ, నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు, ప్రజా సంఘాల సభ్యులు పాల్గొని నివాళులర్పించారు.

పోలింగ్‌కు సర్వం సిద్ధం

- 61 పోలింగ్ కేంద్రాలు... 305మంది సిబ్బంది
- పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు

నవతెలంగాణ-కారేపల్లి



అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా గురువారం జరగనున్న ఎన్నికలకు సంబంధించి కారేపల్లి మండలంలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పోలింగ్ కేంద్రాలలో సిబ్బందిని కేటాయింపు పూర్తి చేసినట్లు తహసీల్దార్ వంకాయల సురేష్ కుమార్ తెలిపారు. మండలంలో 61 పోలింగ్ కేంద్రాలకు 305 పోలింగ్ సిబ్బందితోపాటు 200 మంది పోలీసులను బందోబస్తుగా నియమించమన్నారు. పోలింగ్ ప్రక్రియ ఉదయం 7 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందన్నారు. మండల వ్యాప్తంగా మొత్తం 45,011 ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 22,178 మంది ఓటర్లు ఉండగా, 22,830 మంది మహిళ ఓటర్లు ఉన్నారని తెలిపారు. పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటుతోపాటు సమస్యాత్మక గ్రామాలను 13 గుర్తించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. ఏసీపీ సిఆర్పిఎఫ్ సాంబరాజు, సిఐ బాలరాజు, సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై పుష్పాల రామారావు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. శాంత వాతావరణంలో ఎన్నికల జరిగే విధంగా అన్ని పార్టీల వారు పోలీస్ వారికీ సహకరించాలన్నారు.





సమస్యాత్మక గ్రామాల్లో పటిష్ట బందోబస్తు

నవతెలంగాణ-తిరుమలాయపాలెం

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కమిషన్ ఎన్నికల నగారా మోగించినప్పటి నుండి అభ్యర్థులు నామినేషన్ వేసినప్పటినుండి గ్రామ గ్రామాన మారుమోగిన వివిధ పార్టీల ప్రచార హోరు మంగళవారం సాయంత్రంతో ప్రచార ముగియడంతో బుధవారం ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రతి పోలింగ్ స్టేషన్లో అధికారులు 30న జరిగే ఎన్నికలకు సర్వం సిద్ధం చేశారు. సమస్యాత్మక గ్రామాలు అయినా పిండిప్రోలు బీరోలు సుబ్లేడు తెట్టెలపాడు జల్లేపల్లి తిరుమలాయపాలెం పలు గ్రామాల్లో పోలీస్ అధికారులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా 40 గ్రామ పంచాయతీల పరిధిలోని 49.603 వేల ఓట్లు ఉండగా దానిలో పురుషులు 24.159 స్త్రీలు 25.444 ఉన్నారు. దీనిలో అధికారులు ప్రజలు తమ సద్వినియోగం చేసుకునేందుకు అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్రంలో పాలేరు నియోజకవర్గం ఎంతో ప్రతిష్టాత్మంగా తీసుకున్న అధికార పార్టీ అభ్యర్థిని గెలిపియడానికి కృషి చేశాయి అంతే విధంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపియడానికి తమ పార్టీ వారు శక్తి వంచన లేకుండా గెలుపే లక్ష్యంగా ప్రచార నిర్వహించారు. గురువారం జరిగే ఎన్నికలు ఎంత శాతం పోలాడుతాయో వేచి చూడాలి.

మధిర నియోజకవర్గంలో 2,21,326 ఓటర్లు

నవతెలంగాణ-బోనకల్

మధిర నియోజకవర్గంలో 2,21,326 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు -1,07,111 మంది, మహిళలు - 1,14,206 మంది ఉన్నారు. ట్రాన్స్ జెండర్స్ 9 మంది ఉన్నారు. ముదిగొండ మండలంలో మొత్తం ఓటర్లు 48,157, చింతకాని మండలంలో 41,059, బోనకల్ మండలంలో 35,835, మధిర మండలంలో 56,669, ఎర్రుపాలెం మండలంలో 39,608 ఓటర్లు ఉన్నారు. గతం కంటే ఈసారి పెరిగిన ఓట్లు 23,923 ఓటర్లు అదనంగా పెరిగారు. యువత ఓట్లు 11.26 శాతం పెరగటం విశేషం. మొత్తం పోలింగ్ కేంద్రాలు 268 ఉన్నాయి. నియోజకవర్గంలో సమస్యాత్మకా పోలింగ్ కేంద్రాలు 85 ఉన్నాయి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో నమోదైనా పోలింగ్ శాతం :91.65 శాతంగా ఉంది. 2018 ఎన్నికల్లో రాష్ట్రంలో అత్యధికంగా నమోదైన పోలింగ్ శాతంలో మధిరది రెండో స్థానం కావటం విశేషం. బోనకల్ మండలంలో 40 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఒక పోలింగ్ కేంద్రానికి నలుగురు పోలింగ్ సిబ్బందిని నియమించారు. 40 కేంద్రాలకు గాను 160 మంది సిబ్బంది విధులు నిర్వహించనున్నారు.

పల్లెల్లో పోలీస్ బలగాలు పహారా

నవతెలంగాణ-ముదిగొండ

అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల దష్ట్యా మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించే పోలింగ్ కేంద్రాల వద్ద భారీ సంఖ్యలో పోలీస్ భద్రత సిబ్బందితో గ్రామాలలో పహారా ఏర్పాటు చేశారు. తెలుగురాని ఇతర రాష్ట్రాల నుండి పోలీస్ భద్రత సిబ్బందిని దిగుమతి చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మండలంలో పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతను ఏర్పాటు చేశారు.



జిల్లాలో భారీగా పోలీసు భద్రత ఏర్పాట్లు

పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్

నవతెలంగాణ-ఖమ్మం

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో భారీగా పోలీసు భద్రత ఏర్పాట్లను చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ తెలిపారు. ఓటింగ్‌కు అవసరమయ్యే సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు సెయింట్ జోసెఫ్ స్కూల్, ఖమ్మం రూరల్ మండలం శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ కాలేజ్‌లో సిద్ధంగా ఉన్న జిల్లా పోలీస్ యంత్రాంగంతో పాటు మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్ర పోలీసులతో పాటు కేంద్ర సాయుధ బలగాలతో పోలీస్ కమిషనర్ మాట్లాడి ఎన్నికలలో పోలీసుల విధివిధానాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. పౌరుల స్వేచ్ఛకు భంగం కలగకుండా ప్రలోభాలకు తావు లేకుండా ఓటరు పోలింగ్‌కు కదిలేలా జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి తగిన ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 390 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో కేంద్ర సాయుధ పోలీసు బలగాలను మొహరించినట్లు తెలిపారు. ఓటింగ్‌కు అవసరమయ్యే సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు ?చేర్చేలా బందోబస్తు చేపట్టారని, పోలింగ్‌తో పాటు ఈవీఎంల భద్రత, ఓట్ల లెక్కింపు రోజున కట్టుదిట్టమైన భద్రత కల్పించేలా పోలీస్ కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్ సిబ్బందికి అప్పగించిన భాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణకు లోబడి పనిచేయాలన్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటర్లు తమ ఓటు వేసిన తర్వాత పోలింగ్ బూత్, పోలింగ్ స్టేషన్ చుట్టూ తిరగకుండా చూసుకోవాలన్నారు. ఓటింగ్ చివరి గంటలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ స్టేషన్ 100 మీటర్ల వ్యాసార్థంలో గుమిగూడడం, వాహనాలు నిలపడం వంటి లేకుండా చూడలన్నారు. పోలీస్ స్టేషన్, ఎస్ హెచ్‌వో, మొబైల్ పార్టీ ఇంచార్జీ, క్యూఆర్టి, ఎస్ఎస్టి మొదలైన ముఖ్యమైన ఫోన్ నంబర్‌లను సిబ్బందికి ఇచ్చిన డ్యూటీ పాస్‌పోర్ట్ పొందుపరిచినట్లు తెలిపారు. ఏదైనా సమస్య తలెత్తినప్పుడు మీ పరిధిలోని మొబైల్ పార్టీకి లేదా పోలీస్ స్టేషన్‌కు సమాచారం తెలియజేయాలన్నారు. ఓటర్లను క్యూలైన్లో నిలబెట్టాలని, అగ్గిపెట్టెలు, యాసిడ్, సెల్ ఫోన్లు, ఇంక్ పెన్నులు, నీళ్ల సీసాలు, మారణాయుధాలు, తుపాకీలు మొదలైన నిషేధిత పదార్థాలతో ఎవరినీ పోలింగ్ స్టేషన్‌లోకి అనుమతించవద్దన్నారు. ప్రిసైడింగ్ అధికారి ప్రత్యేకంగా అభ్యర్థించకపోతే ఏ పోలీసు అధికారి పోలింగ్ బూత్‌లోకి ప్రవేశించకూడదన్నారు. 144 సెక్షన్ అమలులో ఉన్న నేపథ్యంలో గుంపులుగా ఉండకుండా చూడాలన్నారు.